## ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు



**రైల్వే కోడూరు, మే 6(నిఘా న్యూస్):** ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పవని ఒక ప్రకటనలో రైల్వే కోడూరు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ హెచ్చరించారు. 30 మైక్రాన్స్ కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై జరిమానాతో పాటు శిక్ష తప్పదు అన్నారు. కోడూరు పట్టణంలోని అన్ని దుకాణాలకు ఇదివరకే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

## రేషన్ కార్డుల ఈ కేవైసీ గడువు పెంపు



**రైల్వేకోడూరు, మే 6 (నిఘా న్యూస్):** రేషన్ కార్డుదారులు అనివార్య కారణాలవల్ల ఈ కేవైసీ పూర్తి చేయలేక పోవడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించిందని రైల్వే కోడూరు తహసిల్దార్ మహబూబ్ చాంద్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లల వేలిముద్రల సమస్యలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాలలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ పూర్తి చేసుకోకపోతే రేషన్ కార్డు రద్దు అవుతుందని అన్నారు.

## అనారోగ్యంతో విలేకరి మృతి



**నారాయణపేట, మే 6 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ ఉర్దూ దినపత్రిక సహారా విలేఖరి గా పనిచేస్తున్న అబ్దుల్ వసీం (36) అనారోగ్య కారణంగా మంగళవారం స్వగ్రామం ఉట్కూర్‌లో మృతి చెందారు. అబ్దుల్ వసీం మీడియా మిత్రులతో కానీ ప్రజా ప్రతినిధులతో కానీ ప్రజలతో చిరునవ్వుతో పలకరించే అబ్దుల్ వసీం మరణ వార్త విన్న మీడియా మిత్రులు కంటతడి పెట్టారు. అంత్య క్రియలలో మిత్రులు ప్రజా ప్రతినిధులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభా వంతులను సన్మానించిన కాటా దంపతులు



**అమీన్‌పూర్, మే 6 (నిఘా న్యూస్):** గ్రామంలోని శ్రీ పద్మావతి హై స్కూల్‌లో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గౌడ్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్‌గా 568 మార్కులతో బిందు, స్కూల్ సెకండ్‌గా 550 మార్కులతో దివ్య, దొరస్వామి, అలాగే ప్రీతి, సాయిరాం (535 మార్కులు) ప్రతిభ కనబరిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై మహిళల నిరసన



**ముస్తాబాద్, మే 6(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామపంచాయతీ ముందు నిరసన చేపట్టిన మహిళలు. పం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇడ్ల ఎంపికలో కాంగ్రెస్ నాయకులు కమిటీ వేసుకొని గుట్టుచప్పుడు కాకుండా తమకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే విదంగా జాబితా ఎంపిక చేస్తున్నారని మండిపడ్డారు.రోడ్డు వెడల్పులో మా ఇండ్లు సగం వరకు తొలగించడం జరిగింది. సీసీ రోడ్డు వేయడం వలన ఎలాంటి ఉపయోగం లేకుండా మారాయని,వర్షం పడితే ఇండ్లలోకి నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మరి కొందరి ఇండ్లు రోడ్డుకు లోపలి వైపు ఉన్నా శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు.కాబట్టి ఎంపిక ప్రక్రియ అందరి సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి లేక పోవడంతో ఫోన్ ద్వారా వారితో మాట్లాడారు. రేపు కార్యాలయానికి వచ్చి అన్ని విషయాలు మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని కార్యదర్శి చెప్పడంతో నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ, లస్మవ్వ, హంస,శోభ ఎల్లవ్వ,సుజాత బాబాయి, నరేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**పఠాన్‌చెరు, మే 6 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని. వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన. 46 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాజు, తదితరులు.

# పెచ్చులూడుతున్న తహసీల్దార్ కార్యాలయం

**నిర్మించిన 23 ఏళ్లకే శిథిలావస్థకు చేరిన భవనం**

**కార్యాలయానికి కొత్త భవనాన్ని నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి**




**అంబర్‌పేట, మే 6 (నిఘా న్యూస్):** హైదరాబాద్ కలెక్టరేట్ పరిధిలోని అంబర్ పేట మండల రెవెన్యూ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. 23 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం రెండు దశాబ్దాలకే శిథిలావస్థకు చేరుకుంది. అప్పట్లో ఈ భవన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకం సిమెంటు, ఇసుకను వాడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే కొద్ది కాలానికే తాసిల్దార్ భవనంపై భాగంలో, చుట్టూ గోడలు పలుచోట్ల పగుళ్లుతేలి పెచ్చులూడుతున్నాయి. దీని కారణంగా వర్షకాలం వరద నీరు లోనికి ప్రవేశిస్తూ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిసారి వర్షాకాలం వర్షపునీరు పడి కార్యాలయంలోని కొన్ని ఫైళ్లు,వస్తువులు తడిసిముద్దవుతున్నాయి. అలాగే కార్యాలయంలో స్లాబ్ పలు పెచ్చులూడిపోయి కింద పనిచేస్తున్న ఉద్యోగుల మీద, వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలమీద పడుతూ ప్రమాదాలు సైతం జరిగాయి. అదే విధంగా కార్యాలయంలో ఉద్యోగులు కూర్చువడానికి తగినన్నీ గదులు కూడ నిర్మించలేదు. దీంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇతర సిబ్బంది ఆరు బయట టాయిలెట్ వద్ద టేబుళ్లు, కుర్చీలు వేసుకుని విధులను నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. 2001లో అప్పటి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ రాజేశ్వర్ తివారీ హయంలో ఈ భవనాన్ని నిర్మించారు. అప్పటి కేంద్రమంతి బండారు దత్తాత్రేయ, అప్పటి మంత్రులు అశోక్ గజపతి, విజయరామరాజు, శివప్ర సాద్, సి.కృష్ణయాదవ్‌లు భవనాన్ని ప్రారంభించారు. అప్పట్లో నాసిరకం ఇసుక, సిమెంట్, ఇటుకలతో భవనాన్ని నిర్మించడంతో కొద్దికాలానికే భవనం పగుళ్లు తేలింది. వర్షకాలం వరదనీరు కార్యాలయంలోకి వస్తుండటంతో ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలు కూర్చోవడానికి ఇక్కడ తగినన్ని కుర్చీలు కూడా ఉండడం లేదు. దీంతో ప్రజలు నిలబడి పనులు చేయించుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా 23 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కార్యాలయానికి ఇప్పటివరకు కొత్తగా సున్నం కానీ, రంగులు కాని వేయలేదు. మరమ్మతులు కూడ చేయించకపోవడంతో కార్యాలయం పూర్తిగా పురాతన భవనాన్ని తలపిస్తుంది. మండల రెవెన్యూ కార్యాలయానికి కొత్త భవనాన్ని నిర్మించాలని పలు మార్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లిన వారు పట్టించు కోవడం లేదనే ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే నిధులు నుండి కొత్త భవనం నిర్మించాల్సి ఉండగా ఆ దిశగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఇటీవల డిసిపి కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మండల రెవెన్యూ కార్యాలయానికి కొత్త భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారని ప్రజలు గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మండల రెవెన్యూ కార్యాలయానికి ఉన్న చోటే అధునాతన భవనాన్ని నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనంతగిరిలో జై బాపు జై బీమ్ జై సంవిధాన్ యాత్ర



**అనంతగిరి, మే 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపుమేరకు అనంతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బొజ్జగూడెం తండా, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, అమీనాబాద్, మొగలాయి కోట, పాలారం, క్రిష్టపురం గ్రామాల్లో జై బాపు -జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జాతి పిత మహాత్మా గాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఆ నాటి కాంగ్రెస్ పార్టీ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ, వారి కృషిని ప్రజల కి వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు చిలకమూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దేగా కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామ,మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, వివిధ గ్రామల గ్రామ శాఖ అధ్యక్షుడు రామకోటయ్య, ధారావత్ సైదులు, వీరబాబు, బాబు, వేణు, కోటేశ్వరరావు, జ్ఞానేందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ

**నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, మే 6 (నిఘా న్యూస్):** పటాన్చెరు పెద్ద ఆసుపత్రిగా పేరుందిన టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోటి 70 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందే పడకలతో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మించి దశబ్ది కాలం పూర్తి కావడం మూలంగా, పైపులైన్లు, డ్రైనేజీలు, డోర్లు, ఫ్లోరింగ్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఇటీవల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో పాటు ఏరియా ఆసుపత్రి పక్కనే నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిధుల నుండి మరో కోటి రూపాయలు ఏరియా ఆసుపత్రి మరమ్మతుల కోసం కేటాయించబోతున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, టీఎస్ఎంఐడిసి ఏఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి



**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభా వంతులకు సన్మానం**

**భైంసా, మే 6 (నిఘా న్యూస్):** భైంసా పట్టణంలో పదవ తరగతి విద్యార్థులు ఇష్ట పడి చదివి భవిష్యత్ లో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్య అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 250కి పైగా విద్యార్థులు మంచి మార్కులు సాధించడం సంతోష కరమన్నారు.ఆత్మీయ అభినందన సభకు వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లి తండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమలు ఎమ్మెల్యే నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం రాష్ట్రంలోనే ప్రథమ మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నయనం నృత్యకళ నిలయం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగా ధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు సీనియర్ నాయకులు నారాయణ్ రెడ్డి, మాజీ ఎం.పిపిలు, మాజీ జడ్.పి.టి సిలు,ఉపాధ్యాయ సంఘ నాయకులు, బిజెపి మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల విద్యాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- తేమ శాతం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- భరోసా కల్పించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మనోహరాబాద్, మే 6 (నిఘా న్యూస్):** మనోరాబాద్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలను ప్రతిఘటిద్దాం

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**




**వలిగొండ, మే 6(నిఘా న్యూస్):** స్త్రీల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. మంగళవారం ఐద్వా సభ్యత్వ క్యాంపెయిన్‌ను వలిగొండ పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 72వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ లో గొప్పగా ప్రారంభం చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సుమారు వందల కోట్ల రూపాయలు ఏరకంగా ఖర్చు చేస్తుందని ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న మహిళల దాడులు,హత్యలు విషయంలో ప్రభుత్వం ఎందుకు సక్రమంగా చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అప్పులు పుడతలేవని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దుబాయ్ తో పోటీ పడి హైదరాబాద్ లో నిర్వహించడం వల్ల ఏం ఉద్ధరిస్తారని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల్లో కేసిఆర్ ఆరు లక్షల 71వేల కోట్లు, 15నెలల్లో రేవంత్ రెడ్డి 1లక్ష 50వేల కోట్లు మొత్తం 8లక్షల 24వేల కోట్లు అప్పు చేశారని రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్ళిందని మర్చిపోయారా, మిస్ వరల్డ్ పోటీల దీని వెనుక ఉన్న రహస్యం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళలు ఈ పోటీలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యరాణీ, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్మద,సహాయ కార్యదర్శి కూర మంగమ్మ,నాయకులు వేముల లలిత, ఉండ్రాటి నాగలక్ష్మి, సిర్పంగి స్వప్న, ఐలమ్మ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవనాన్ని సందర్శించిన డిఆర్ఓ



**తూప్రాన్, మే 6 (నిఘా న్యూస్):** గత కొంతకాలంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో కోర్టు ఏర్పాటు ప్రక్రియ కొనసాగింది.ఇందులో భాగంగా మెదక్ డిఆర్ఓ భుజంగరావు తూప్రాన్ లో సన్నద్ధం చేసిన నూతన కోర్టు భవనాన్ని పరిశీలించారు. అనంతరం తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా తక్షణమే కోర్టు పనులను పూర్తి చేయాలని తెలిపారు, ఇందులో తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, ఎంపీడీవో శేషాద్రి, ఎమ్మార్వో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నాచారం, మే 6 (నిఘా న్యూస్):** నాచారంలో 63 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నాచారం డివిజన్ స్నేహపురి కాలనీ పార్కులో 13 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం 50 లక్షల రూపాయల వ్యయంతో నాచారం అన్నపూర్ణ కాలనీలోని బేడ బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతితో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్లు కీర్తి, వినీత్ భారత నాయకులు కార్యకర్తలు, స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాచారం డివిజన్ బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.